# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## పెద్ద మోటర్లతో ఊరు ఉండాల్నా పోవాల్న

కాంగ్రెసోళ్ల మాటలు ఇంటే ఊర్లు బుగ్గిపాలు అయితాయి. ఆల్లకు ఎవుసం గురించి తెలుత్తదా లేక ఉత్తగనే మాట్లడుతార. ఇట్ల మాట్లాడే మమ్మల్ని 50ఏండ్లు కరెంట్ గోస పెట్టిండ్రు. ఎప్పుడు పడితే అప్పుడు కరెంట్‌పోయి పంట లను పోగొట్టుకున్నాం. అలాంటిది ఇప్పుడు 24 గంటల కరెంట్‌తో పండ గలా ఎవుసం చేసుకుంటున్నాం. కరెంటు కోసం సూడాల్సిన పనిలేదు. ఎప్పుడూ కరెంట ఉంటది కనుక మేము బీఆర్ఎస్ వెంటే ఉంటాం.

– మూత గంగు, మహిళా రైతు, భీమ్‌గల్



## నారుమడి కూడా తడువదు

భీమ్‌గల్, నవంబర్ 27: రేవంత్ రెడ్డి అంటున్నట్టు మూడు గంటల కరెంట్‌తో మేము పోసిన నారుమడి కూడా తడువదు. అలాంటిది ఎకరం పొలం పారియవచ్చని అంటున్నాడంటే ఎవుసం మీద ఏం అవగాహన ఉందనుకోవాల. మూడు గంటల కరెంట్, 10హెచ్‌పీ మోటర్లతో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదు. కాంగ్రెస్ నాయకులు అంటున్నట్లు రైతులందరూ 10హెచ్‌పీ మోటర్లు పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపో తాయి. భూమిలో ఉన్న నీళ్లన్నీ అయిపోయి బోర్లు ఎత్తిపోతాయి. ఎవ్వరం కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మం.

– కోట లింబన్న ,రైతు, దేవన్‌పల్లి,మండలం భీమ్‌గల్

## తిన్నతిండి మనసునవట్టది

కరంటు సక్కగుండకుంటే తిన్నతిండి గూడా మనసునవ ట్టది. రోకంతా పంటపైనే ఉంటది. కరంటు ఎప్పుడత్తుందా, నీళ్లు పారిత్తమా లేదా అన్న దానిపైనే ధ్యాస ఉంటది. ఇప్పుడున్న 24గం టలు తీసేసి మూడు గంటలిస్తమంటే మేమేం గావాలె. ఉన్నది తీసేత్త అని ఎవడైనా మాట్లా డుతడా. ఇంకా మంచిగిత్తమని జెప్పాలేగని. గిసుంటోళ్లు జేసుట్లనే మాఅసొంటోళ్లు ఆగమై తుండ్రు. పరేషానయి, పానాలు కరాబుజేసు కుంటుండ్రు. ఇప్పుడిస్తున్నట్లే 24గంటల కరంటుండాలె. మాకిష్టమైనపుడు నీళ్లు పారి చ్చుకునేట్లు ఉంటేనే పంటలు సేతికత్తయి. లేక పోతే పంటలు ఎండిపోవడం ఖాయం.

– ఒల్లాడపు సుజాత, మహిళా రైతు, దోన్‌పాల్



# దగాకోరు కాంగ్రెస్

- రైతులను ముంచేలా కుట్రలు
- అధికారంలోకి రాకముందే అన్నదాతల నోట్లో మన్ను పోస్తున్న వైనం
- రైతుబంధు నిలిచిపోయేలా హస్తం పన్నాగం
- కాంగ్రెసోళ్లకు ఓటేస్తే.. మనగోతి మనమే తవ్వుకున్నట్లేనని రైతుల ఆవేదన
- రైతు సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం
- లస్కీ తీసుకోం.. కారునే గెలిపిస్తామని స్పష్టీకరణ



## కాంగ్రెస్‌ను నమ్మే రోజులు పోయాయి

రైతుల కాంగ్రెస్ నాయకులను నమ్మే రోజులు పోయాయి. మళ్లీ కరెంట్‌తో మమ్మల్ని మోసం చేయాలని, పాత రోజుల్లోకి తీసుకుపోవాలని చూస్తుండ్రు. అప్పుడు ఉన్నప్పుడు సక్కగా కరెంట్ ఇయ్యాలేదు కానీ ఇప్పుడు 3గంటల కరెంట్‌తో ఎకరం పొలం పారియ్యొచ్చు అని మాకే ఎవుసం గురించి చెబుతున్నాడంటే వాళ్లను ఏమనాలి. ఎన్ని కథలు పడ్డా వాళ్లను నమ్మం. 24గంటల కరెంట్ ఇచ్చి మమ్మల్ని ఆదుకుం టున్న బీఆర్ఎస్ వెంటే మేము ఉంటాం. ఎవరెన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా నమ్మం.

– బంగ్ల మహిపాల్, రైతు, గోన్‌గొప్పుల,మండలం భీమ్‌గల్



## మతి భ్రమించిన మాటలు...

వ్యవసాయం జేసే ఏ వ్యక్తి అయినా మూడు గంటల కరంటు సరిపోతదని చెప్పడు. రైతుకు అనుకూలంగా కరంటు ఇస్తే రేవంత్‌రెడ్డికి ఎందుకంత కోపమో మాకైతే అర్థం కావడం లేదు. మూడు గంటల కరంటు సరిపోదనంగనే 10హెచ్‌పీ మోటరు అంటడు. పోరగం డ్లాడుకున్నట్లు మాట్లాడుడు, రైతులు ఎట్ల కనిపిస్తు న్నరో మరి. ఇష్టమచ్చినట్లు మాట్లాడితే రైతులు చూస్తూ కూర్చోరు. తగిన సమాధానం చెప్తరు. రైతుల కోసం మేలు చేసే మాటలు చెప్పాలే గాని, ఏదివడితే అదిమాట్లాడితే తనంతటోడు లేడన్నట్లుగా వ్యవహరిం చడం, రైతులను కించపరిచేలా మాట్లాడడం, ఇప్పుడే గిట్ల ఉంటే అధికారంలోకి వస్తే ఇంకా ఎట్ల మాట్లాడు తాడో, ఎట్ల వ్యవహరిస్తడో.



– ఏలేటి శంకర్‌రెడ్డి, రైతు, వడ్యాట్

## మోటరు పైసలు ఎవరు భరిస్తారు

మోర్తాడ్, నవంబర్ 27: ఇప్పుడు కరంటు, నీళ్లు మంచిగ ఉన్నాయి. మంచిగ పంటలు పండించుకుం టున్నం. మూడు గంటల కరంటిస్తే ఎట్ల పారిస్తరు. 10హెచ్‌పీ మోటరు పెట్టాలంటే పైసలెవరిస్తరు. ఒక్కో మోటరు పెట్టుకోవాలంటే లక్షకు పైగా ఖర్చ యితది. పైపులు మార్చాలె. ఇవన్నీ ఎవరు భరిస్తరు. అబద్ధాలు చెప్పినా నమ్మేటట్లన్న ఉండాలే గాని మరీ ఇంత దిగజారినట్లు మాట్లాడడం అవసరమా. ఎవుసం చేసే ఎవరైనా సరే ఖర్చు తక్కువ కావాలే, పంటలు మంచిగ పండాలనుకుంటడు. ఎవుసం తెలిని వారు మాట్లాడితే చందమామ ఇంట్లకచ్చినట్లే అనిపిస్తది. ఎవరు మాట్లాడినా ఎవుసం గురించి తెలుసుకుని మాట్లాడితే రైతుల్లో ఇజ్జత్ ఉంటది.

– దడివె గంగాధర్, రైతు, మోర్తాడ్



## రైతులను మోసంజేసుడు మంచిది కాదు

మోర్తాడ్, నవంబర్ 27: మూడు గంటల కరంటు చాలు, మూడెకరాలు పారి య్యవచ్చు అనుడు, ఎట్ల సాధ్యమనేసరికి 10హెచ్‌పీ మోటరు పెట్టు కోవాలే అనుడు ఇది రైతులను మోసంజేసుడు కాకపోతే ఇంకేంటి. సరే అవన్నీ సాధ్యమైతయ్ అనుకుంటే మూడు గంటల్ల రైతులం దరూ 10హెచ్‌పీ మోటర్లతో నీళ్లను గుంజాలనుకుంటే ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటయా? అవికూడా ఉన్నయనుకుందం, భూమిలో నీళ్లు ఉంటయా? ఇవన్నీ ఆలోచించకుండా నోరుంది కదా అని ఇష్టమొ చ్చినట్లు మాట్లాడితే రైతులెవ్వరూ ఆగమయ్యేందుకు సిద్ధంగా లేరు. రైతులను ఆగంజేసే పనులు మానుకొని రైతులకు మేలు జరిగే పను లేమన్నా ఉంటే అవగాహన చేసుకుని మాట్లాడితే ఇనేతందుకన్న మంచిగుంటది.

– తూర్పు అశోక్‌రెడ్డి, రైతు, దొన్కల్